సీఎం జగన్‌తోనే సుపరిపాలన

సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే సుపరిపాలన సాధ్యమవుతుందని ప్రజలు నమ్ముతున్నారు. మా నమ్మకం నువ్వే జగన్ అంటూ ముఖ్యమంత్రి ఫొటోతో కూడిన స్టిక్కర్లను తమ ఇంటి గోడలకు అతికించి ప్రభుత్వానికి మద్దతు తెలుపుతున్నారు. జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్‌సీపీ నాయకులు బుధవారం పలు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పనితీరు ఎలా ఉందని అడగగా.. ప్రతి ఒక్కరూ బాగుందని బదులిచ్చారు.

– సాక్షి నెట్‌వర్క్ బొబ్బిలి, రాజాం


సంతకవిటి: మంతినలో స్టిక్కర్లు అందజేస్తున్న సర్పంచ్ ఈశ్వరరావు, తదితరులు


రాజాం: గార్రాజుచీపురుపల్లిలో స్టిక్కర్లు అంటిస్తున్న కన్వీనర్ సన్యాసినాయుడు, ఎంపీటీసీ పద్మావతి, తదితరులు


రేగిడి: బూరాడలో 'మా నమ్మకం నువ్వే జగన్' నిర్వహిస్తున్న వైస్ ఎంపీపీ జగన్మోహనరావు, సర్పంచ్ శశిభూషణరావు


వంగర: వీవీఆర్‌పేటలో ఓ ఇంటికి 'మా నమ్మకం నువ్వే జగన్' స్టిక్కర్‌ను అంటిస్తున్న జేసీఎస్ మండల కన్వీనర్ మరిశర్ల విజయలక్ష్మి


రాజాం సిటీ: కంచరాంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహిస్తున్న నాయకులు


బాడంగి: మండలంలోని డొంకినవలసలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు గండి శంకరరావు, పార్వతి, చంటి, తదితరులు


తెర్లాం: ఉద్దవోలులో మా నమ్మకం నువ్వే కార్యక్రమంలో పాల్గొన్న సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు


రామభద్రపురం: దిగువ హరిజనవీధిలో మా భవిష్యత్ నువ్వే జగనన్న కార్యక్రమంలో ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు, తదితరులు


బొబ్బిలి: పాత బొబ్బిలిలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో పాల్గొన్న చోడిగంజి రమేష్ నాయుడు తదితరులు


బొబ్బిలి: పట్టణంలోని ఐదో వార్డులో మామిడి చంటి ఆధ్వర్యంలో పాల్గొన్న నాయకులు

పేదరిక నిర్మూలనే సీఎం జగన్ లక్ష్యం

సంతకవిటి: పేదరిక నిర్మూలనే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. మండలంలోని మండవకురిటి గ్రామంలో బుధవారం 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్లలో ఆయా కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వంపై ప్రజల్లో రోజురోజుకూ పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు లేనిపోని ఆరోపణలు చేస్తున్నా యని దుయ్యబట్టారు. జెడ్పీ వైస్ చైర్మన్ సిరిపురం జగన్‌మోహనరావు, మాజీ వైస్ ఎంపీపీ గండ్రేటి కేసరి, సర్పంచ్ బత్తుల జ్యోతీశ్వరరావు, ఎంపీటీసీ బత్తుల కుమారి, మండల జేసీఎస్ కన్వీనర్ రాగోలు రమేష్‌నాయుడు, తాలాడ ఎంపీటీసీ సన్యాసినాయుడు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

గడప గడపకూ సంక్షేమ పథకాలు

● ఎమ్మెల్యే శంబంగి

బొబ్బిలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం గడప గడపకూ సంక్షేమ పథకాలు అందిస్తోందని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. బుధవారం సాయంత్రం పట్టణంలోని 12వ వార్డులో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ హయాంలో ఒక్కో కుటుంబానికి ఎంత లబ్ధి చేకూరినదీ వివరిస్తూ బుక్‌లెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు మాట్లాడుతూ, వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఎన్నుకుంటే సంక్షేమం మరింత ముందుకు వెళ్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్వీ మురళీ కృష్ణారావు, పార్టీ మండల అధ్యక్షుడు శంబంగి వేణుగోపాలనాయుడు, కమిషనర్ ఎస్. శ్రీనివాసరావు, మండల జనార్దనరావు, వివిధ వార్డుల ఇన్‌చార్జ్‌లు, కౌన్సిలర్లు, మున్సిపల్, సచివాలయ సిబ్బంది, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే శంబంగి

టైలరింగ్ సామగ్రి పంపిణీ

రాజాం: మండల మహిళా సమాఖ్య వద్ద కుట్టుమిషన్ శిక్షణలో పాల్గొంటున్న మహిళలకు బుధవారం కిట్లు అందించారు. వైకేపీ ఏసీ చిరంజీవి వీటిని శిక్షణార్థులకు అందించారు. కుట్టుశిక్షణ నేర్చుకునేందుకు అవసరమైన దారపుఉండలు, కత్తెర, సూదులు, తదితర సామగ్రి అందులో ఉన్నాయి. జిల్లా మహిళా, యువజన ఉపాధి శిక్షణ కార్యక్రమంలో భాగంగా భారత్ డైనమిక్ లిమిటెడ్ సంస్థ ఈ శిక్షణ ఇస్తోంది.

సీఎంను కలిసిన ఎమ్మెల్యే జోగులు

రాజాం: శ్రీకాకుళం జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఎమ్మెల్యే కంబాల జోగులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. హెలీపాడ్ సమీపంలో సీఎంను కలిసి రాజాంలో తాజా పరిస్థితులను వివరించారు. ప్రస్తుతం రాజాంలో జరుగుతున్న అభివృద్ధి పనులను సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు ఎమ్మెల్యే మీడియాకు వెల్లడించారు.


సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో ఎమ్మెల్యే జోగులు

సంక్షిప్తంగా..

ఉపాధి కూలీల వివరాలు 'ఇ–శ్రమ్'లో నమోదు చేయండి

సంతకవిటి: మండలంలో ఉపాధి వేతనదారులంతా ఇ–శ్రమ్ యాప్‌లో నమోదయ్యేలా చూడాలని రాజాం సర్కిల్ లేబర్ ఆఫీసర్ కొండలరావు ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో బుధవారం ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ప్రతీ వేతనదారుడు వైఎస్సార్ బీమాలో చేర్చేలా ఫీల్డ్ అసిస్టెంట్లు బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఎంపీడీఓ ఎస్.రఘునాథాచారి, ఏపీఓ త్రినాథరావు, ఈసీ మురళి తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు

తెర్లాం: చిన్నారులకు క్రమం తప్పకుండా వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి దీక్షితారాణి అన్నారు. స్థానిక ఒకటో గ్రామ సచివాలయంలో చిన్నారులకు బుధవారం వ్యాక్సిన్లు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వ్యాక్సిన్ వేయడం వల్ల వ్యాధుల నుంచి చిన్నారులను కాపాడవచ్చన్నారు. పిల్లలకు టీకాలు వేయించే విషయంలో తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది ప్రశాంతి, ఆశ వర్కర్లు ఉన్నారు.

సేవాభావం అలవర్చుకోవాలి

రాజాం సిటీ: విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరు సేవాభావాన్ని అలవర్చుకోవాలని జీసీఎస్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.పురుషోత్తమరావు అన్నారు. బుధవారం మున్సిపాల్టీ పరిధి బుచ్చెంపేటలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ సేవా శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. తడిచెత్త, పొడిచెత్త ఆవశ్యకతను తెలియజేయడంతో పాటు ఆరుబయట మలవిసర్జనతో కలిగే అనర్థాలను ప్రజలకు వివరించాలని ఎన్ఎస్ఎస్ క్యాడెట్లకు సూచించారు. ఎన్ఎస్ఎస్ పీఓలు సీహెచ్ రవీంద్రకుమార్, గోవిందరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యాప్రమాణాల పెంపే లక్ష్యం

వంగర: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల విద్యాప్రమాణాలు పెంపు లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేయాలని జిల్లా ఏఎంఓ బి.ప్రసాదరావు అన్నారు. వంగర ప్రాథమిక పాఠశాలను బుధవారం ఆయన తనిఖీ చేశారు. పాఠశాల రికార్డులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరును పరిశీలించారు. జగనన్న విద్యాకానుక కిట్లు భద్రపరిచేందుకు వంగర జెడ్పీ ఉన్నత పాఠశాలను ఎంపిక చేసినట్లు చెప్పారు. ఆయన వెంట ఎంఈఓ వై.దుర్గారావు ఉన్నారు.

బాధ్యతగా పనిచేయాలి

రేగిడి: పంచాయతీ కార్యదర్శులు బాధ్యతగా పనిచేయాలని ఎంపీడీఓ జి.కాశీవిశ్వనాథరావు సూచించారు. మండలపరిషత్ కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రధానంగా గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. వడదెబ్బపై ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు.

అప్రమత్తత తప్పనిసరి

రామభద్రపురం: అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక శాఖాధికారి బీఆర్ నాయుడు అన్నారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని గాంధీబొమ్మ సెంటర్, స్థానిక పెట్రోల్ బంక్ వద్ద అగ్నిప్రమాదాల నివారణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై బుధవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లీడ్ ఫైర్‌మన్ త్రినాథ, తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి సాగు విస్తీర్ణం పెంచాలి..

● ఎమ్మెల్యే శంబంగి

బొబ్బిలి: రానున్న భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని ప్రకృతి వ్యవసాయం సాగు పెంచాలని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు సూచించారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యంలో ఖరీఫ్ లక్ష్యాలను సాధించేందుకు రూపొందించిన ప్రణాళికల పోస్టర్లను, కరపత్రాలను ఎమ్మెల్యే శంబంగి బుధవారం ఆవిష్కరించారు. మండలంలో 3,260 మంది రైతుల ద్వారా 4,255 ఎకరాల్లో ప్రకృతి సాగు చేపట్టనున్నట్లు సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు శంబంగి వేణుగోపాలనాయుడు, జేసీఎస్ టౌన్ ఇన్‌చార్జ్ రేజేటి ఈశ్వరరావు(విసు), వైస్ ఎంపీపీ అరసాడ శంకరరావు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.